క్లుప్తంగా

పరామర్శ



వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం బోర్డు మెంబర్ గంట్యాడ వెంకటలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. పట్టణంలోని పిల్లపేటలో ఆమె కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. మృతురాలి భర్త బుజ్జి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారి లో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, పతివాడ రాజారావు, సువ్వాడ అప్పలనాయుడు, గంట్యాడ విష్ణుమూర్తి ఉన్నారు.

రైస్ కార్డుల పంపిణీ



లబ్ధిదారులకు రైస్ కార్డులు అందజేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు

వేపాడ: మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో 20 కుటుంబాలకు నూతనంగా మంజూరైన బియ్యం కార్డులను ఎంపీపీ సత్యవంతుడు, సర్పంచ్ అరుణ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింట కుళాయిల పరిశీలన



కుళాయిల ద్వారా నీటిసరఫరాను పరిశీలిస్తున్న ఏఈ దేవి

వేపాడ: మండలంలోని నల్లబిల్లి పంచాయతీ శివారు గ్రామం వారాదిలో ఏర్పాటు చేసిన ఇంటింట కుళాయిలను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులు రూ.9.60 లక్షలతో కుళాయిలు ఏర్పాటు చేశామని చెప్పారు. డైరెక్ట్ పంపింగ్ విధానంలో తాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఏఈ వెంట గ్రామ పెద్ద నాగిరెడ్డి చిరంజీవి, తదితరులు ఉన్నారు.

వ్యాకులమాత యాత్ర ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ గోవిందరావు

కొత్తవలస: మండలంలోని కొండదాబాల వద్ద ఈనెల 4వ తేదీన వ్యాకులమాత యాత్ర నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు బుధవారం పరిశీలించారు. యాత్రకు ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతో పాటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలు మూలల నుంచి సుమారు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని పాస్టర్లు డీఎస్పీకి వివరించారు. పటిష్ట పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేస్తా మని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెప్పారు. సీఐ వి.చంద్రశేఖర్, ఏఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కుర్చీల వితరణ



లైబ్రేరియన్ శ్రీధర్‌కు కుర్చీలు, ప్లాంక్‌లు అందజేస్తున్న కానిస్టేబుల్ వెంకట్

శృంగవరపుకోట: స్థానిక శాఖాగ్రంథాలయానికి కొత్తవలస పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ చింతాడ వెంకట్ రూ.5 వేల విలువ చేసే రీడింగ్ చైర్స్, ప్లాంక్స్ బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోసం గ్రంథాలయంలో చదువుకునేందుకు వచ్చే యువత కోసం వీటిని అందజేశానని చెప్పారు. దాతకు లైబ్రేరియన్ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న సత్యసాయి ట్రస్ట్ సభ్యులు

వేపాడ: సోంపురం ఉన్నత పాఠశాలలో 41మంది పదోతరగతి విద్యార్థులకు సత్యసాయి ట్రస్ట్ సభ్యులు బుధవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగించుకుని పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. హెచ్‌ఎం బి.పి.ఎ.రాజు సత్యసాయి ట్రస్ట్ సభ్యులు కుమారస్వామి, ఎల్.వి.ఎస్ నాయుడు, రామ్మూర్తి ఉపాధ్యాయుడు వి.జగన్నాథం పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

- మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం
- అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం ఇది
- ప్రతిపక్షాల మాయ మాటలు, ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని నమ్మొద్దు
- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, శ్రీనివాసరావు



గజపతినగరం: డ్వాక్రా సంఘాల సభ్యులకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య ,ఎమ్మెల్సీరఘురాజు

గజపతినగరం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా మాట ఇస్తే దానికి కట్టుబడి ఉంటారని, 2019 ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల్లో ఉన్న అప్పును నాలుగు విడతల్లో చెల్లిస్తామని ప్రతిపక్ష నేత హోదాలో 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత శతశాతం అమలు చేశారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గజపతినగరం బైపాస్ రోడ్డు సమీపంలో మండలస్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు బుధవారం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా, చేయూత, జగనన్న తోడు తదితర పథకాలను అమలు చేస్తున్నారని చెప్పా రు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధికశాతం మహిళలకే వర్తించేలా సీఎం జగన్ చేశారని అన్నారు. మండలంలోని 1,186 డ్వా క్రా సంఘాల్లోని12,219 మంది సభ్యులకు రుణమాఫీ కింద నాలుగు విడతల్లో వారి ఖాతాల్లో రూ.32.25 కోట్లకుపైగా ప్రభుత్వం జమచేసిందని వివరించారు. 2014 ఎన్నికల సమయంలో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చే స్తానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలా మోసం చేశారో గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గజపతినగరం నియోజకవర్గంలో అనేక గ్రామాలకు తారురోడ్లు, సీసీరోడ్లు వేశామని, కాలువలు నిర్మించామని, నాడు–నేడు ద్వార ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని, వంతెనల నిర్మాణం తదితర అభి వృద్ధి పనులు చేపట్టామని చెప్పారు.

ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం జగన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి అని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ఇప్పటి వరకు ప్రజల ఖాతాల్లోకి నేరుగా రూ.2.53 లక్షల కోట్లను జమ చేసిందని చెప్పారు. అవినీతి, లంచాలకు తావులేకుండా పాలన సాగిస్తున్నామని అన్నారు. లక్షలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేశామని, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముంగిటకు తెచ్చామని చెప్పారు. ఎంపీడీఓ కిశోర్ కుమార్,వెలుగు ఏపీఎం యు.జగదీష్‌కుమార్, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, సీనియ ర్ నాయకులు నారాయణమూర్తిరాజు, ప్రభూజీరాజు, జెడ్పీటీసీ గార తవుడు, ఏఎంసీ చైర్మన్ వి.ముత్యాల నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, వైస్ ఎంపీపీలు కర్రి శ్రీదేవి, జి.దమయంతి, పీఏ సీఎస్ అధ్యక్షుడు కె.ఆదినారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్య క్షుడు ఎస్.పైడిరాజు, ఎంపీటీసీలు ఎం.సూర్యకళ, రేగలత, కర్రి కళావతి, మండల జేసీఎస్ కన్వీనర్ కె.సుబ్రహ్మణ్యం, నాయకులు బెల్లాన త్రినాథరావు,మండల సురేష్,రెడ్డి పద్మావతి,రేగ సురేష్,మాజీ జెడ్పీటీసీ ఎం.శ్రీధర్, లెంక శ్రీనివాసరావు,కడుపుట్ల పైడిపునాయుడు,గణేష్ పాల్గొన్నారు.

రూ.2.45 లక్షలు జమయ్యాయి



వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో మా సంఘం సభ్యులకు రూ.2.45 లక్షలు జమయ్యాయి. వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, సున్నా వడ్డీ పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించింది. ఏ ప్రభుత్వంలోనూ అందనన్ని పథకాలు ఇప్పుడు అందుతున్నాయి. – బెల్లాన ఆదిలక్ష్మి, తుమికాపల్లి, గజపతినగరం మండలం

చిరువ్యాపారం చేసుకుంటున్నా...



ఆసరా పథకంలో భాగంగా నాకు నాలుగు విడతల్లో రూ.48వేలు అందింది. ఈ సొమ్ముకు తోడు నవరత్నాల పథకాల ద్వారా అందిన ఆర్థిక సహా యానికి, మరికొంత డబ్బులను కలిపి చిరువ్యాపారం చేసుకుంటూ హాయిగా బతుకుతున్నాం. జగనన్నకు రుణపడి ఉంటాం. – తలారి బంగారమ్మ, తలారి గ్రామం, ఎల్.కోట మండలం



గజపతినగరం: ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు



లక్కవరపుకోట: ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు

మహిళల ఆర్థిక ప్రగతే లక్ష్యం



లక్కవరపుకోట: లబ్ధిదారులకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

లక్కవరపుకోట: మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని సంతపేట జంక్షన్ సమీపంలోని శాంభవి లేవుట్‌లో బుధవారం నిర్వహించిన మండల స్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలకు ఆయన అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ అమలు చేశారన్నారు. ఎస్.కోట నియోజకవర్గంలోని 5,931 డ్వాక్రా సంఘాల్లోని 66, 228 మంది సభ్యులకు వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో రూ.155.72 కో ట్లు చెల్లించామని చెప్పారు. డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామని 2014 ఎన్నిక ల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేయకుండా మహిళలను మోసం చేసి, వారిని మరింత అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు. డ్వాక్రా సంఘాలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేస్తామని 2019 ఎన్నికల్లో ప్రతిపక్షనేత హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను సీఎం అయిన తర్వాత నిలబెట్టుకున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనన్ని పథకాలను సీఎం జగన్ అమలు చేశారని, మన, తన, పార్టీ, వర్గం,వర్ణం, మతం,ప్రాంతం తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కు తుందన్నారు.ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎల్.కోట, జామి మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, గొర్లె రవి కు మార్, వెలుగు ఏసీ ఎస్.ఆదియ్య, ఏపీఎంలు ఆర్.అనురాధ, టి.అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల, మండల జేసీఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, నాయకులు బోకం అప్పారావు, గుమ్మడి స్వాతికుమారి,ఎస్.కె.మదీన,పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి



భూమిపూజ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి: స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న కాలనీలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో సంబంధిత పనులకు జెడ్పీ చైర్మన్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉందని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. సర్పంచ్ సుధారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పతివాడ రాజారావు, మంగళగిరి శ్రీను, రొతు పైడిరాజు, ఎంపీడీఓ జి.గిరిబాల, ఏఈ డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రమీల

గుర్ల: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ పొట్నూరు ప్రమీల అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. శాఖల వారీగా ప్రగతిపై అధికారులు సభకు వివరించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సంబం ధించి రైతులు మిల్లులకు ధాన్యం పంపించిన వారం రోజుల్లోనే వారి ఖాతాలో బిల్లులు జమ చేశామని ఏఓ తిరుపతిరావు చెప్పారు. ఇంకా గ్రామాల్లో రైతుల వద్ద ధాన్యం ఉంటే వాటిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లో ఇంటింటి కుళాయిల పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. అనంతరం బదిలీపై వెళుతున్న ఎంపీడీఓ కల్యాణిని ఎంపీపీతో పాటు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు సత్కరించారు. వైస్ ఎంపీపీలు తోట తిరుపతి రావు, అంబల్ల లక్ష్మి, నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, సీఎస్‌డీటీ శోభ పాల్గొన్నారు.

లెప్రసీ వ్యాధి గ్రస్తులపై వివక్ష తగదు

కొత్తవలస: లెప్రసీ(కుష్టు) వ్యాధి గ్రస్తులపై వివక్ష చూపరాదని వియ్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాలకృష్ణ అన్నారు. లెప్రసీ పక్షోత్సవాల్లో భాగంగా మండలం లోని వియ్యంపేట, చీడివలస గ్రామాల్లో బుధ వారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకోబాక్టీరి యా వల్ల వస్తుందన్నారు. శరీరంపై గోదుమ రంగులో స్పర్శలేని మచ్చలు ఉంటే కుష్టు వ్యాధిగా అనుమానించవచ్చన్నారు. లక్షణాలు ఉన్న వారు ఆలస్యం చేయకుండా సమీప పీహెచ్‌సీల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే, నివారణకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందని చెప్పా రు. కుష్టు వ్యాధి గ్రస్తులపై వివక్ష చూపబోమని, లెప్రసీ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పీహెచ్‌సీ సిబ్బంది ఎస్.జగదాంబ,పద్మావతి,ఈశ్వరరావు,సత్యారావు పాల్గొన్నారు.

కోనూరులో వైద్యశిబిరం

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కోనూరు గ్రామంలో సర్పంచ్ బూడి శ్రీరాముల నాయుడు, వైస్ ఎంపీపీ జి.రామకృ ష్ణరాజు ఆధ్వర్యంలో బుధ వారం వైద్యశిబిరం నిర్వహించారు. శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరంలో కోనూ రు గ్రామంతో పాటు చుట్టుపక్క గ్రామాలకు చెందిన ప్రజలు 300 మంది వైద్య సేవలు పొందారు. వీరికి వైద్యులు గుండె, కీళ్లు, సాధారణ వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. స్థానిక పెద్దలు గడి అప్పలనాయుడు, మీసాల అక్కునాయుడు, బూడి సీతారాము, యడ్ల తవిటినాయుడు పాల్గొన్నారు.

కొండతామరపల్లిలో..

గంట్యాడ: కొండతామరపల్లి గ్రామంలో తిరుమల మెడికవర్ ఆస్పత్రి, రోటరీ క్లబ్, శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత సాధారణ, నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 200 మందికి వైద్య సిబ్బంది బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేశారని సర్పంచ్ కొడెల ముత్యాలనాయుడు తెలిపారు. స్థానిక నాయకులు కొడెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కోనూరులో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

రాయితీపై సూక్ష్మసేద్యం పరికరాలు

వేపాడ: ప్రభుత్వం రాయితీపై సూక్ష్మసేద్యం పరికరాలు (డ్రిప్‌లు, స్పింకర్లు) అందజేస్తోందని, రైతులు సద్వినియోగించుకోవాలని ఏపీ ఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ సూచించారు. వీలుపర్తి గ్రామంలో రైతులకు బిందు, తుంపర సేద్యం ప్రయోజనాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లు ఉన్న రైతులు డ్రిప్, స్పింకర్ల పరికరాలకు రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పరికరాల వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయవచ్చని చెప్పారు. 90శాతం రాయితీతో డ్రిప్, స్పింకర్ల యూనిట్‌లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.


అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న జైహింద్‌కుమార్

గంట్యాడ: గజపతినగరం నియోజకవర్గస్థాయి ‘ఆడుదాం–ఆంధ్ర’ పురుషుల వాలీబాల్ పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన మండల జట్టును జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ రామవరంలోని తన నివాసంలో బుధవారం అభినందించారు. సచివాలయ కార్యదర్శి ఎల్. తవుడు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

దత్తిరాజేరు: మండలంలోని చౌదంతివలస గ్రామంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుడు గేదెల సూర్యభాస్కర్ పెద్ద కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈశిబిరంలో 32 మంది యువకులు నుంచి ఎస్.వి.ఎస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తం సేకరించారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు సాయికుమార్, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటు హక్కుని వినియోగించుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ హేమంత్ కుమార్, మహిళా ఉద్యోగులు

జామి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్ సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కు ఆవశ్యకత, వినియోగంపై మండలకేంద్రంలో వివిధ కార్యాలయాల మహిళా సిబ్బందితో కలిసి బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, రాజ్యాంగం కల్పించి న ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని తహసీల్దార్ అన్నారు. డీటీ సునీత, ఐసీడీఎస్ సిబ్బంది,మహిళా వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓలకు సన్మానం



బొండపల్లి: ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ చలంనాయుడు,అధికారులు



వేపాడ: ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు,అధికారులు



లక్కవరపుకోట: ఉద్యోగ విరమణ చేసిన వీఆర్‌ఓ అప్పలనాయుడు దంపతులను సన్మానిస్తున్న తహసీల్దార్ కల్యాణచక్రవర్తి



జామి: ఎంపీడీఓ సతీష్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ అరుణ,జెడ్పీటీసీ సరయు, తదితరులు

బొండపల్లి/వేపాడ/జామి: బొండపల్లి, వేపాడ, జామి మండలాల ఎంపీడీఓలు వై.వి.రాజేంద్రప్రసాద్, బి.ఎస్.ఎస్.కూర్మనాథ్ పట్నాయక్, ఎం.సతీష్ వేరే జిల్లాలకు బదిలీ అయ్యారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ కార్యాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు బుధవారం సన్మానించారు.

సేవలతోనే గుర్తింపు

లక్కవరపుకోట: ఏ ఉద్యోగికైనా విధి నిర్వహణలో అందించిన సేవలే సమాజంలో ప్రత్యేక గుర్తింపుని స్తాయని తహసీల్దార్ టి.కల్యాణచక్రవర్తి అన్నారు. మండ లంలోని గంగుబూడి వీఆర్‌ఓగా పనిచేసి ఉద్యోగవిరమణ చేసిన డి.సీహెచ్.అప్పలనాయుడును తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం సన్మానించారు. డీటీ వై.రాజేష్, మండల సర్వేయర్ రామం,పలువురు వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండలంలోని అలమండ గ్రామానికి గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ దేముడుబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 220/33 కేవీ సబ్‌స్టేషన్ వద్ద రణస్థలం ఫీడర్‌కు సంబంధించిన కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేయ నున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు మూడు మండలాలకు...

గుర్ల/చీపురుపల్లిరూరల్(గరివిడి): గుర్ల మండలంలోని నాగళ్లవలస, చీపురుపల్లి మండలంలోని గచ్చలవలస, పి.కె.పాలవలస, గరివిడి మండలంలోని కోనూరు విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధి గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారి పి.హరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గరివిడి రు.11 కేవీ విద్యుత్ ఫీడర్ మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.